

నేటి దినపత్రిక

# సూర్య

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

www.suryaa.com


05 జనవరి 2026 పేజీలు : 08

సోమవారం


మెరుగైన విద్య అందితేనే..

## మంచి భవిష్యత్తు

మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

మెరుగైన విద్య అందితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని మంత్రి నారాయణ అన్నారు. బలిజసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాపు భవన్‌లో బలిజ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగూరు నారాయణ ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రికి కాపు సంఘ నేతలు ఘనస్వాగతం పలికి మంత్రి చేసిన అభివృద్ధికి సంబంధించిన ఆడియో వీడియోలను కాపు నేతలు ప్రదర్శించారు. ముందుగా మంత్రి నారాయణ, తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పదో తరగతి, ఇంటర్ మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన బలిజ విద్యార్థులకు వారిద్దరూ పురస్కారాలు, నగదు బహుమతి అందజేశారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఏడేళ్ల నుంచి ప్రతిభా పురస్కారాలు అందిస్తున్న బలిజ సేవా సమితికి అభినందనలు తెలిపారు. సేవాకార్యక్రమాల్లో తులసి సీడ్స్ యాజమాన్యం సేవలు అభినందనీయమన్నారు. సరైన విద్య అందితే ప్రతీ ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు చదువే ఈ స్థాయిని ఇచ్చిందని

-మిగతా 2లో

వీపీఆర్ లాంటి వ్యక్తి జిల్లాకు

## ఎంపీ అవడం మన అదృష్టం





- కావలి రూరల్ మండలం వెంకటేశ్వరపురం, పెద్ద రాముడు పాలెంలో వైభవంగా విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్స్ ప్రారంభోత్సవం
- ఆయన సారథ్యంలో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉన్నారు
- 2017లో పెట్టిన ప్లాంట్ ఇప్పటికీ అద్భుతంగా పని చేస్తోంది
- సీఎం సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తోంది



నెల్లూరు, మేజర్‌న్యూస్ :


సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు జిల్లా అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం వెంకటేశ్వరపురం, పెద్ద రాముడుపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లను వారు ప్రారంభించారు. తొలుత వెంకటేశ్వరపురం గ్రామానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. అందమైన రంగవల్లులతో ఆహ్వానం పలికారు. అనంతరం వీపీఆర్ అమృత ధారా వాటర్ ప్లాంట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం సమయంలో హామీనిచ్చిన మేరకు వెంకటేశ్వరపురం, పెద్ద రాముడు పాలెం గ్రామాల్లో ఈ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశామన్నారు. స్థానిక నాయకులు ఏడుకొండలు, తిరుపతి తదితరులు శ్రద్ద తీసుకుని పనులు చేయించారన్నారు. ఈ వారంలో దాదాపు 19 ప్లాంట్లు ప్రారంభిస్తామన్నారు. ఇప్పటివరకు 175 ప్లాంట్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ప్లాంట్ ఇప్పటికీ నిరంతరంగా పని చేస్తుందని వివరించారు. ఏ సమస్య ఉన్నా తమ ఫౌండేషన్ చూసుకుంటుందని వివరించారు. జిల్లాలో 1050 మందికి ట్రై సైకిల్స్ ఇచ్చామని, కావలిలో 175 అందించామన్నారు. వాటి మెయింటెనెన్స్ కూడా తామే చూస్తున్నామని చెప్పారు. ఉదయగిరి నియోజకవర్గం నుంచి విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇప్పటివరకు రెండు నెలల కాలంలో ఉదయగిరి, వరికుంటపాడు, సీతారామపురం మండలాల్లో 12 వేలమందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు వారిలో 7000 మందికి కంటి అద్దాలు అందజేసి వారి చూపుని మెరుగుపరిచామన్నారు. ప్రస్తుతం మరో బస్సును ఏర్పాటు చేయబోతున్నట్టు వివరించారు. ఆ బస్సును కావలి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పంపిస్తామన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి తమ ఎప్పుడు కట్టుబడి ఉన్నామని, ఎమ్మెల్యే అడిగిన వెంటనే కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కోనేరు ఏర్పాటుకు రెండు కోట్ల నిధులు అందించామన్నారు. జనవరి చివరి నాటికి పూర్తి చేసేలా పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సహకారంతో కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి 17 కోట్లతో

-మిగతా 2లో

దేశంలోనే తొలిసారి

## విద్యుత్ ఛార్జీల తగ్గింపు

- గత ప్రభుతం ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి? ప్రజలపై 32 వేల 116 కోట్లు భారం మోపింది.
- సిఎంఆర్‌ఎఫ్ ద్వారా చంద్రబాబు నిరు పేదలకు మెరుగైన ప్రాణభిక్ష పెడుతున్నారు..
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

గత ప్రభుతం ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32వేల116కోట్లు భారం మోపితే కూటమి ప్రభుత్వం యూనిట్‌కు 13 పైసలు విద్యుత్ చార్జీలు తగ్గించిందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆమె ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశారు.

-మిగతా 2లో

భూమి నాదేనన్న భరోసా లక్ష్యంగా

## రాజముద్రతో పాస్‌పుస్తకాలు

- డిజిటల్ భూరికార్డులతో పారదర్శకత
- దుర్మార్గంగా 35లక్షల పాస్‌బుక్‌ను మార్చిన వైసిపి సర్కార్
- రెవిన్యూవ్యవస్థలో ప్రక్షాళనకు శ్రీకారం
- అనూహ్యంగా సూపర్‌సిక్స్ అమలు
- త్వరలో అన్నదాత సుఖీభవ నిధులు : మంత్రి ఆనం



చేజర్ల/ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :

రైతులకు చెందిన భూమి తమదే అనే భరోసా,నమ్మకం, ధైర్యం కల్పించే లక్ష్యంగా రాజముద్రతో పట్టాదార్‌పాస్‌బుక్‌లను అందిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్లమండలం పెరుమాళ్లపాడులో ఏర్పాటుచేసిన మీభూమి–మీహక్కునినాదంతో రెవిన్యూ సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. తొలుత మంత్రి ఆనంకు తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. సదస్సులో రైతులకు ప్రభుత్వం నూతనంగా

-మిగతా 2లో

## జిల్లా అభివృద్ధి వీపీఆర్‌తో సాధ్యం

- లక్ష కోట్ల బీపీసీఎల్ తీసుకురావడంలో ఆయన కృషి మరువలేనిది
- సీఎం చంద్రబాబు ఆశీస్సులతో దగదర్తి విమానాశ్రయం
- నిరంతరం ప్రజాక్షమం కోసం పరితపిస్తుంటారు
- జలదానంతోపాటు నేత్ర దానం కూడా చేస్తున్నారు
- వీపీఆర్ ఎంపీ కావడం ఈ జిల్లా ప్రజల అదృష్టం



నెల్లూరు, మేజర్‌న్యూస్ :


ప్రజాసేవ చేయాలను ఒకే తలంపుతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులతో 48 లక్షలతో ఏర్పాటు చేయనున్న శంకుస్థాపన కార్యక్రమంలో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా వార్డుకు చేరుకున్న ప్రభాకర్ రెడ్డికి పలికారు.

-మిగతా 6లో

# వీపీఆర్ లాంటి వ్యక్తి జిల్లాకు ఎంపీ అవడం మన అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

కావలి ట్రంకు రోడ్డు విస్తరణ చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అనుకుంటే కట్టుపెట్టి సాధిస్తారని కొనియాడారు. ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం ప్రజల అదృష్టమన్నారు. ఎమ్మెల్యేతోపాటు.. ఎంపీగా నా తరఫున చేయగలిగింది చేస్తానని వెల్లడించారు. కొండ బిట్రగుంట సమీపంలోని జాతీయ రహదారిపై అండర్పాస్ ఏర్పాటుకు కేంద్రమంత్రితో చర్చిస్తున్నామని వెల్లడించారు. సేవ చేయడానికి తాము రాజకీయాల్లోకి వచ్చామని తప్పకుండా చేసి తీరుతామన్నారు. అల్లూరుకు సెంట్రల్ లైటింగ్ తీసుకువచ్చామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అలుపెరగకుండా శ్రమిస్తున్నారని, ఇటీవల ఢిల్లీ వచ్చి లక్ష కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను రాష్ట్రానికి తీసుకువచ్చారన్నారు. అందులో 15 వేల కోట్ల అనుమతులు కూడా తీసుకున్నారని కొనియాడారు. 31వ తేదీన పెన్షన్ అందజేస్తూ గ్రామీణల కళ్ళల్లో సంతోషం నింపుతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 50వేల కోట్లు పింఛన్ డబ్బు సం ఖర్చు చేశారున్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పనిచేయడం తమకు ఎంతో గర్వకారణమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాకి ఎంతో ఒక చరిత్ర ఉందనీ, వేల కోట్లు సంపాదించినవారు అనేకమంది జిల్లాలో ఉన్నారన్నారు. ఇటీవల కాలంలో దాతలు కనుమరుగవుతున్న తరుణంలో ప్రజల ముందుకు వచ్చిన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని చెప్పారు. తన జీవితాన్ని నెల్లూరు జిల్లా అభివృద్ధికి అంకితం చేశారన్నారు. ఎన్ని కోట్లు సంపాదించినా, ఎంత సంపాదించినా తన ఆనందం అంతా దీనితోనే ఉంటుందని చెప్పారు. నిరంతరం దానం చేయాలంటే దానికి మనసు ఉండాలనీ, దానికి గొప్ప మనసుతో పాటు దాతృత్వం కూడా ఉండాలన్నారు. ఇప్పుడు పెట్టిన 170 ప్లాంట్లన్నీ కూడా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారంటే కఠోరమైన దీక్ష వల్లే సాధ్యం అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి వ్యక్తి తెలుగుదేశం పార్టీకి దొరకటం మన అదృష్టమని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం ఇద్దరం పని చేసి చూపిస్తామన్నారు. ఎమ్మెల్యే అయిన తర్వాత మొట్టమొదట గ్రామానికి 90 లక్షల రూపాయల



సిమెంట్ రోడ్లు వేయించనన్నారు. కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేపించినట్లు వెల్లడించారు. చెప్పలేరు ఆగు దగ్గర రివీట్ మెంట్ ఏర్పాటు చేయించి నూతన రహదారిని ఏర్పాటు చేస్తామన్నారు. కావలి ప్రాంతం చుట్టూ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని భవిష్యత్తులో ఈ ప్రాంతం కనక పట్టణంగా మారుతుందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావలికి మరో బైపాస్ ఏర్పాటుకు కేంద్రం వద్ద ప్రయత్నాలు చేస్తున్నారని ఆ రహదారి కూడా ఏర్పడితే లాజిస్టిక్ హబ్‌గా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో దగదర్తి ఎయిర్పోర్ట్‌కు భూసేకరణకు లైన్ క్లియర్ అయిందని ఇచ్చారని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు నాయకత్వం, అదేవిధంగా లోకల్‌గా మనకు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులు మనకు కావాలని నియోజవర్గానికి మెండుగా ఉంటాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు ప్రభాకర్ రెడ్డి సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డి, కావలి ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ పార్లమెంట్ పార్టీ ట్రెజరర్ కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి జనసేన నాయకులు గుడి హరి రెడ్డి, విపిఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శంకర్, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూమి నాదేనన్న భరోసా లక్ష్యంగా రాజముద్రతో పాస్‌పుస్తకాలు



(మొదటి పేజీ తరువాయి)

రాజముద్రతో రూపొందించిన పట్టాదార్‌పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ గత జగన్‌ప్రభుత్వం తన బొమ్మతో పాస్‌బుక్‌లు రూపొందించారని, దుర్మార్గపు ఆలోచనతో ఎన్నికలకు ముందు 35లక్షల పాస్‌బుక్‌లను మార్చేశారని, కోటిమంది రైతులకు చెందిన భూములపై వారికి హక్కులేకుండేలా ఎందుకూపనికిరాని పాస్‌బుక్‌లను ముద్రించే ప్రయత్నం చేశారని తీవ్రంగా విమర్శించారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన పాస్‌పుస్తకాలు దొంగనోటు లాంటివని, అవి ఇంట్లో ఉన్నా అరిష్టమని, నెల్లూరు జిల్లాలో 235గ్రామాల్లో 1.05లక్షల మందికిపైగా రైతులకు జగన్‌బొమ్మతోకూడిన పాస్‌బుక్‌లను పంపిణీ చేశారని, ఆత్మకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 13గ్రామాల్లో 5486పట్టాలను పంపిణీ చేశారని ఆయన విమర్శిస్తూ వాటి స్థానంలో ప్రభుత్వరాజముద్రతో క్యూ ఆర్‌కోడ్‌తో భద్రతాప్రమాణాలతో కూడిన పాస్‌బుక్‌ల పంపిణీకి శ్రీకారం చుట్టామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేస్తే రైతులకు తమ భూములకు సంబందించిన అన్ని వివరాలు అప్పటికప్పుడే కన్పిస్తాయని ఆయన తెలిపారు. రైతుల భూహక్కులకు భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా నూతన పాస్‌బుక్‌లు రూపొందించి పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. డిజిటల్‌భూరికార్డులతో పారదర్శకత పెరిగిందని, వివాదాలకు చెక్ పడుతుందని ఆయన వెల్లడించారు. పట్టాదార్ పాస్‌బుక్‌లతో ఎలాంటి తప్పు దొర్లినా తక్షణమే సరిచేస్తామని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం రీసర్వేపేరుతో చేపట్టిన భూములకు



జగన్‌బొమ్మలు ముద్రించి 650కోట్ల రూపాయలు దిర్వినియోగం చేశారని ఆయన దుయ్యబట్టారు. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో రెవిన్యూవ్యవస్థలో లోపాలను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని, రైతన్నలకు అండగా నిలుస్తామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికలనాటి సూపర్‌సిక్స్ హామీలను అనూహ్యంగా అమలుచేశామని, త్వరలోనే రైతులకు అన్నదాతసుఖీభవ నిధులు జమచేస్తామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## విద్యుత్ ట్రూఆప్ చార్జీలను పూర్తిగా రద్దుచేశాం

గత ప్రభుత్వం ఐదేళ్ళలో 32166కోట్ల రూపాయల విద్యుత్ ట్రూ ఆప్‌చార్జీలను ప్రజలనుండి వసూలుచేసిందని, ఇకనుండి ట్రూఆప్‌చార్జీలను పూర్తిగా రద్దుచేసి 4497కోట్ల రూపాయల ట్రూఆప్ చార్జీలను ప్రభుత్వమే భరించేలా నిర్ణయించామని మంత్రి రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. తిరుపతి రీజియన్ పరిధిలో ఈనిర్ణయంతో 1551.69కోట్ల రూపాయలమేరకు ప్రజలకు లబ్ధి కల్గిందని ఆయన వివరించారు. విద్యుత్‌చార్జీలను కూడా తగ్గించే యోచనలో ఉన్నామని కూడా ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం అన్నారెడ్డిపాళెం, చేజర్ల మండలం పెరుమాళ్ళపాడులకు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. పెరుమాళ్ళపాడులోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి 1.5కోట్ల రూపాయలు మంజూరు చేశామని, త్వరలో పనులు ప్రారంభమవు తాయన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు తాళ్లూరు గిరినాయుడు, సోమశిల ప్రాజెక్టుకమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, మండలాధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు అన్నలూరు శ్రీనివాసులునాయుడు, రావి పెంచలరెడ్డి, సర్పంచ్ తల్లపునేని నరసమ్మ, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, అనంతసాగరం మండల టిడిపి అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి, తెలుగుదేశం బిసిసెల్ జిల్లా నాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు, తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్య అందితేనే మంచి భవిష్యత్తు



(మొదటి పేజీ తరువాయి)

మంత్రి వెల్లడించారు. చదువుకోవటం వల్లే తనపై తనకు నమ్మకం కలిగిందన్నారు. ఈ స్థాయికి రావడానికి, విద్యాసంస్థలు నెలకొల్పడానికి దోహద పడిందన్నారు. తనను ఎమ్మెల్యేగా 72 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించిన ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు స్పష్టంచేశారు. అభివృద్ధి, సంక్షమంతో ప్రజల ఋణం తీర్చుకుంటానన్నారు. పేదపిల్లలకు విద్యని ఆస్తిగా ఇవ్వాలన్నదే తన సంకల్పం అన్నారు. ఇప్పటికే వీఆర్సినీ అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించామన్నారు. 200 కోట్లతో మరో 14 స్కూల్స్ ని విఆర్సీకి మించి సిద్దం చేస్తున్నామన్నారు. వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్లతో మరో ఇంటర్ నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామనీ వివరించారు. కాపు భవన్ నిర్మాణం బలిజలు ఎప్పటి నుంచో ఉన్న కల అని, 2014లో రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో కాపు భవన్‌ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. తన వొంతుగా కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించానని మంత్రి స్పష్టం చేశారు. అదనపు అంతస్తుకు తాజాగా మరో కోటి రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. బలిజలు అభ్యున్నతికి నావంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం తులసి రామచంద్ర ప్రభు మాట్లాడారు. బలిజ సేవాసమితి మంచి కార్యక్రమం చేపట్టిందన్నారు. విద్యార్థుల్లో అణుబాంబు కంటే ఎక్కువ శక్తీ సామర్థ్యాలు ఉంటాయన్నారు. క్రమశిక్షణతో సరైన ఆలోచనతో ముందుకెళితే అనుకున్నది సాధిస్తారాని వ్యాఖ్యానించారు. అందుకు మంత్రి నారాయణ నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నేతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు

(మొదటి పేజీ తరువాయి)

22వ విడత సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలో 34 మందికి 17 లక్షల రూపాయల 25వేల రూపాయలు, నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పుడు 13 మందికి దాదాపు 8లక్షల 60వేల రూపాయల విలువైన చెక్కులు అందచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో 74 మందికి దాదాపు 1 కోటి 25 లక్షల రూపాయలు. కోవూరు నియోజకవర్గంలో 571 మంది అనారోగ్య బాధితులకు 6కోట్ల 20లక్షల 53వేలు వేల అందించినట్టు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. 2019లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్టంలో మిగులు విద్యుత్ వుందన్నారు. విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గించేస్తానని ప్రగల్భాలు పలికి ట్రూ ఆప్ పేరిట గత ఐదేళ్ల పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట ప్రజల నడ్డి విరిచారన్నారు. ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు 13 పైసలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందనన్నారు. 4వేల 498 కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయమన్నారు. గత ప్రభుత్వ పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూళ్లు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50లకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. సిఎంఆర్‌ఎఫ్ ద్వారా నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం లక్షలాది మందికి ప్రాణభిక్ష పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, కొడవలూరు మండల టీడీపీ అధ్యక్షులు నాపై వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చి, కోవూరు, విడవలూరు, ఇందుకూరు పేట మండలాల టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏటూరి శ్రీహరి శ్రీహరిరెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, రాష్ట చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, యల్లాయపాలెం, గుండాలంపాలెం సొసైటీల అధ్యక్షులు ఏకొల్లు వంశీధర్‌రెడ్డి, బద్వేలు వినీల్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ రైతు సంఘ నాయకులు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను అభినందించిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదులో డిసెంబర్ 27వ తేదీన గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన భారీ కూచిపూడి వృత్య కార్యక్రమంలో కావలి పట్టణానికి చెందిన శ్రీ మేధా వృత్య కళా నిలయం నృత్య బృందం గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించారు. ఈ నృత్య బృందానికి కోవూరు సరయు కృష్ణ ఆధ్వర్యంలో 13 మంది చిన్నారులు ఈ రికార్డును కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది బాల, బాలికలు ఏకకాలంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చి ప్రపంచ రికార్డు నెలకొల్పారు. అందులో భాగంగా కావలి ప్రాంతానికి చెందిన చిన్నారుల భాగస్వామ్యం పట్టణ ప్రజలకు ఎంతో గర్వకారణంగా నిలిచారు. సాంప్రదాయ భారతీయ నృత్య కళను ప్రపంచ వేదికపై నిలబెట్టడంలో శ్రీ మేధా వృత్య కళానిలయ నిలయం విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో కావ్య కృష్ణారెడ్డి గురువు కోవూరు సరయు కృష్ణతో పాటు గిన్నిస్ వరల్డ్ రికార్డులు ప్రతిభ సాధించిన చిన్నారులను చిరు సత్కారంతో ఘనంగా అభినందించి, ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులు ప్రతిభను ప్రశంసిస్తూ, వారి భవిష్యత్తు రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఆకాంక్షంచారు. అనంతరం వారు మాట్లాడుతూ, చిన్న వయసులోనే శాస్త్రీయ నృత్య కళలో ప్రాముణ్యత సాధించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ స్థాయిలో పాల్గొనడం అత్యంత గర్వకారణమని, గురువు కోవూరు సరయు కృష్ణ శిక్షణ కృషివల్లే ఈ పిల్లలు ఇంత గొప్ప విజయాన్ని సాధించి కావలికి ప్రపంచ పటంలో నిలిపేందుకు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కావలి ప్రాంతంలోని కళా ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారులు గురువు ఇతరులు పాల్గొన్నారు.

# సన్మానసభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ విఠపు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ గత నెల 31వ తేదీన పదవీ విరమణ పొందిన మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామానికి చెందిన హెచ్ మోహన్ ప్రసాద్ పదవీవిరమణ సన్మాన సభ మండల కేంద్రంలోని జీఆర్ఎన్ యూటీఎఫ్ భవన్ నందు ఆదివారం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఆదర్శ ఉపాధ్యాయుడిగా, యూటీఎఫ్ ప్రముఖ నాయకుడిగా, అక్షరాస్యత, జనవిజ్ఞానవేదిక తదితర సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసిన వ్యక్తిగా విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షమానికి, సామాజిక అభివృద్ధికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి-1 తిరుపతయ్య, అనంతసాగరం మండల విద్యాశాఖ అధికారి-2 ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరుకు చెందిన ప్రజా వైద్యులు సుధాకర్ రెడ్డి, లాయర్ శేషారెడ్డి, విశ్రాంత మండల విద్యాశాఖాధికారులు గోవిందయ్య, సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు కలిశెట్టి.వెంకట రమణయ్య, మస్తానయ్య, జీ.సుబ్బరాయుడు, గంగాధర్, సత్యం, జిల్లా రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు బాబురెడ్డి, జిల్లా నాయకులు అచ్చయ్య, శేషులు, చలపతి శర్మ, ఖాజావలి, మురళీధర్, నాయబ్, సాంబశివారెడ్డి, ఇస్మాయిల్, సుబ్బరాయుడు, తిరుపాలు, వెంగయ్య, యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయభాస్కర్ రెడ్డి, కటారి సుధాకర్, మండల రిసోర్స్ పర్సన్ కలిశెట్టి రాజేంద్ర కుమార్, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పొట్టేపాలెం కలుజుపై బ్రిడ్జికి శంకుస్థాపన





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో పొట్టేపాలెం కలుజుపై బ్రిడ్జికి సోమవారం నాడు ఉదయం 9:30 గంటలకు జరగబోవు శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పరిశీలించడం జరిగింది. సోమవారం జరగబోవు పొట్టేపాలెం కలుజుపై బ్రిడ్జికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసనమండలి సభ్యులు , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, వేదగిరి లక్ష్మ నరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, సర్పంచ్ ఏడుకొండలు, ఎంపీటీసీ నేరెళ్ల నారాయణ, టిడిపి నెల్లూరు రూరల్ మండల బిసి సెల్ అధ్యక్షుడు కందల హరి యాదవ్, టిడిపి నాయకులు చెన్నారెడ్డి అశోక్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, వెంకటరమణ, శ్రీనాథ్, ఫిరోజ్, చెంచయ్య, సురేష్, ఈశ్వరయ్య, కరీముల్లా, హర్ష, ప్రశాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## యుటీఎఫ్ నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్ట్

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** యూటీఎఫ్ వింజమూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయగిరి నియోజకవర్గ స్థాయి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 41 పాఠశాలల నుండి 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో మొదటి పది స్థానాలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు నగదు, మెమెంటో బహుమతులు అందజేశారు. మొదటి రెండు స్థానాలు జెడ్పిహెచ్ఎస్ వింజమూరు తృతీయ స్థానం బ్రాహ్మణ కాక, నాలుగవ స్థానం జలదంకి ఐదవ స్థానం బ్రాహ్మణ క్రాక ఆరవ స్థానం జలదంకి ఏడవ స్థానం ఏడవ స్థానం ఏపీ మోడల్ స్కూల్ దుత్తలూరు 8వ స్థానం గుండె మడకల తొమ్మిదవ స్థానం జడ్పీ బాయ్స్ వింజమూర్ పదవ స్థానం బ్రాహ్మణ కాక విద్యార్థులు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రమణ్యం జిల్లా మాజీ వైద్య అధికారి డాక్టర్ మాశిలామణి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్యవివేకానంద విద్యాసంస్థల అధినేత గోపాల్ రెడ్డి యుటిఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బాబురెడ్డి, జిల్లా నాయకులు చలపతి శర్మ వీవిశేషులు మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఇటువంటి అవకాశాలను వినియోగించుకుని విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలని తెలియజేశారు.ం

## సుబ్బమ్మ పార్థివ దేహానికి నివాళులు



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** హిందూ చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రసిక్షణ ప్రముఖ్ రంగనాయకులు అమ్మమ్మ నంద్యాల సుబ్బమ్మ పార్థివాదేహానికి నియోజవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు ముడమాల రమేష్‌రెడ్డి ఆదివారం స్వగృహంలోని పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## దివంగత నేత మేదరమెట్ల కృష్ణారెడ్డికి నివాళులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మంచి మనిషి, పేదల ఆరాధ్య దైవం దివంగత నేత మేదరమెట్ల వెంకటకృష్ణారెడ్డికి ఆయన 11వ వర్ధంతి సందర్భంగా జలదంకి మండలం బ్రాహ్మణక్రాక గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు. మేదరమెట్ల సతీమణి, జలదంకి జడ్పిటిసి మేదరమెట్ల శివలీలమ్మ ఆధ్వర్యంలో ముందుగా స్థానిక సాయిబాబా ఆలయం వద్ద ఉన్న మేదరమెట్ల వెంకటకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శివాలయం సమీపంలోని ఆయన సమాధి వద్ద ఉన్న విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల బిజెపి నాయకుడు వంటేరు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. మేదరమెట్ల వెంకట కృష్ణారెడ్డి పార్టీలకు అతీతంగా ఎన్నో దానధర్మాలు, ఆర్థిక సహాయాలు అందించి దానకర్ణుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు. ఆయన జలదంకి మండలంలో 27 ఆలయాలకు ధ్వజస్తంభాలను సొంత నిధులతో ఏర్పాటు చేయడంతోపాటు ఎన్నో ఆలయాలకు నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాడన్నారు. బ్రాహ్మణక్రాకలో సొంత నిధులతో సాయి మందిరం నిర్మించాడని తెలిపారు. అటువంటి మహానేతను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. జడ్పిటిసి శివలీలమ్మ మాట్లాడుతూ.. మేదరమెట్ల వెంకటకృష్ణారెడ్డి ఉదయగిరి నియోజకవర్గ వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు వంటేరు గోవర్ధన్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జనహిత వాత్సల్య ఆశ్రమ పిల్లలకు బట్టలు పంపిణీ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వనంతోపు సెంటర్ జనహిత వాత్సల్య ఆశ్రమం నందు ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి సాంబశివరావు ఆధ్వర్యంలో ఆశ్రమం నందు ఉన్న 90 మంది పిల్లలకు, తల్లిదండ్రుల్లా చూసుకుంటున్న 15మంది సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత చేతుల మీదుగా కొత్త బట్టలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ సుజాత మాట్లాడుతూ.. తల్లిదండ్రి లేని బిడ్డలను గొప్పగా తీర్చిదిద్దడంతోపాటు ఐఐటి, ఎన్ఐటి స్థాయిలో విద్యనభ్యసించే విధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం తీరు చాలా గొప్పగా ఉందని, ఇక్కడ ఏ బిడ్డలోనూ తల్లిదండ్రులు లేరు అనే కొరత కనిపించట్లేదని, ఈ విధంగా పిల్లల్ని తీర్చిదిద్దుతున్న వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ జీవి సాంబశివరావుకి, అధ్యాపకులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాదరవల్లి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్ పలువురు వక్తలు ప్రసంగించారు.

**ఉచిత ల్యాబ్ పరీక్షలు :** చాగడం ట్రస్ట్ స్వర్గీయ లలితమ్మ భాస్కరరావు పేరు మీదుగా ఎండి గౌరీ శంకర్ సహకారంతో ఏర్పాటు చేయబడిన శిబిరం ద్వారా పిల్లలకు పెద్దలకు 120మందికి అన్ని రకాల ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత ప్రారంభించారు. అదేవిధంగా పిల్లలకు ఎక్కువగా కంటి సంబంధిత సమస్యలు ఉంటాయి. కాబట్టి కంటికి సంబంధించిన టెస్టులు ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ గోపి, శశికళ నిర్వహించారు. అనంతరం మానవసేవే మాధవసేవ టీంలో చాలా గొప్పగా సేవలు అందిస్తూ ఈ మధ్య రిటైర్డ్ కాబడిన డాక్టర్ ప్రసన్న ఆంజనేయ రెడ్డి, ఎస్‌వి వాసుకిను ఘనంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, అదనపు వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాదర వల్లి, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ కో ఆర్డినేటర్ డాక్టర్ సుధీర్, టౌన్ బ్రాంచ్ ఎస్‌బిటి.వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సేవా టీం నిర్వాహకులు అరవ పరిమళ, ఆర్ ఇందిర, ప్రఫుల్ల జయశ్రీ, జీవి పుల్లారెడ్డి, పలువురు అధికారులు, ఉద్యోగులు సేవా టీం సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభల్లో

## 'జలదంకి' ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం

- తిరక్కోవళ్ళూరు శ్రీనివాసులుకు ఘన సత్కారం
- అభినందించిన హెచ్ఎం, సిబ్బంది



**జలదంకి, మేజర్‌న్యూస్ :** గుంటూరులోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో వైభవంగా జరిగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో జలదంకికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ కళాకారుడు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన 'తెలుగు భాషా కవి సమ్మేళనం'లో నెల్లూరు జిల్లా జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తిరక్కోవళ్ళూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషకు, సాహిత్యానికి ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ప్రపంచ వేదికపై తమ సహచర ఉపాధ్యాయుడు సత్కారం పొందడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా వారు శ్రీనివాసులును ప్రత్యేకంగా అభినందించారు.

# విశ్వాసం ఉంటే విశ్వం సహకరిస్తుంది : మాస్టర్ హరికృష్ణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మనకు దేని పట్లనైనా పూర్తి విశ్వాసం ఉన్నచో విశ్వం సహకరించి, అది వాస్తవ రూపం దాలుస్తుందని గూడూరు సీనియర్ పిరమిడ్ మాస్టర్ హరికృష్ణ అన్నారు. వింజమూరులోని శ్రీ వేదవ్యాస వశిష్ఠ పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం నందు ఆదివారంబి ఆత్మజ్ఞానం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని అద్భుతమైన ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. మన పనులు సక్రమంగా నెరవేరడానికి కారణం పూర్తి విశ్వాసము ఉండడమేనని, కొందరి పనులు నెరవేరక పోవడానికి కారణం విశ్వాసం లేకుండా, అనుమానం ఉండడమే అని తెలుసుకోవాలన్నారు. మనకు ప్రస్తుతం కలిగి ఉన్న వాటి పట్ల కృతజ్ఞత ఉండాలని, అప్పుడే అవి అనేక రెట్లు తిరిగి మన దగ్గరికి వచ్చి, ఇంకా కొత్త కొత్తవి మన వద్దకు చేరుతాయని అన్నారు. కృతజ్ఞత లేనిచో, మన దగ్గర ఉన్నవి కూడా మనం కోల్పోవలసి వస్తుందని, ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటూ కొత్త వాటిని సాధించుకోవాలని ఆయన తెలిపారు. మనకు ప్రస్తుతం ఉండే ఆరోగ్యము, శరీరము, సంపద, జ్ఞానము, శక్తి, వృత్తి పట్ల ప్రతిరోజూ ధన్యవాదాలు తెలుపుకోవాలని, అప్పుడు మాత్రమే అవి మరింతగా పెరుగుతాయని, వాటిని మనము చక్కగా ఆస్వాదించగలమని అన్నారు. ఎంతటి అనారోగ్యంతో ఉన్నప్పటికీ, దానిని గూర్చి మర్చిపోయి ఎప్పుడూ ఆరోగ్యం ఉన్నట్లుగా ఆలోచన చేయాలని, అప్పుడు మాత్రమే మనకు సంపూర్ణ ఆరోగ్యం కలిగి, మృత్యువు సైతం మనల్ని మర్చిపోతుందన్నారు. అన్ని భయాలకు మూలం మరణ భయం అని, దీనిని జయించాలంటే ఏకైక పరిష్కార మార్గం ధ్యానం మాత్రమేనని, మరణ భయాన్ని జయిస్తే, అన్ని రకాల భయాలను అతి సులువుగా జయించవచ్చునన్నారు. మనం ఆత్మ అని ఆత్మకు చావు లేదని ఎల్లప్పుడూ ఎరుకలో ఉంచుకోవాలనే జ్ఞానాన్ని అందించారు. ఆనందానికి, ఆరోగ్యానికి, మనశ్శాంతికి ఏకైక చిరునామా ధ్యానం మాత్రమేనని నొక్కి వక్కాణించారు. శాకాహారం యొక్క గొప్పతనాన్ని గూర్చి నినాదాలు ఇస్తూ, కరపత్రాలు పంచుతూ పిరమిడ్ నగర్, చెన్నకేశవస్వామి దేవస్థానం వీధి,వైశ్య బజార్ ఎర్రబెల్లి పాలెం వీధుల ద్వారా మహాకరుణ బిశాకాహార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధ్యాన మిత్రులందరికీ చక్కటి ధ్యాన ప్రసాదం అందించారు. మాస్టర్‌ని శాలువాతో సత్కరించారు. మాస్టర్ గారి యొక్క జ్ఞానం అందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉన్నది. క్లాసుని అందరూ చాలా శ్రద్ధగా విన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రద, రాజేశ్వరి, ఉమా, రాధ, అంకమ్మ, పెంచలమ్మ, ఆదిలక్ష్మి, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, ఆచారి, కిరణ్ ఇంకా 40 మంది ధ్యానులు పాల్గొన్నారు.

## కోడి పందెం స్థావరాలపై దాడులు



**కావలి, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలో రానున్న సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆదేశాల మేరకు ఎస్ఐ తిరుమలరెడ్డి, వారి సిబ్బందితో కలిసి కావలి మండలం కొండయ్యగారి పాలెం గ్రామ సమీపంలోని అమ్మవారి గుడి దగ్గర గల కాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు కోడిపందాలు ఆడుతుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి పదివేల 50రూపాయలు, ఒక కోడిపుంజును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎక్కడైనా గ్రామాల్లో పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు గంజాయి, అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నచో వెంటనే తెలియజేయాలని వారు కోరారు.

# నవాబుపేట, నెల్లూరు రూరల్ పరిధిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ డా అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, టౌన్ ఇన్‌చార్జ్ డిఎస్పి గిరిధర్ రావు, రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు సూచనల మేరకు సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచడానికి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట లక్ష్యంగా నవాబు పేట సర్కిల్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ, నెల్లూరు రూరల్ సర్కిల్ పరిధిలోని అల్లీపురం టిడ్కో హౌసెస్ ప్రాంతాల రెండుచోట్ల ఏకకాలంలో ఆదివారం తెల్లవారుజామున కార్డెన్ సర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమానికి పలువురు సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది, స్పెషల్ పార్టీతో కలిపి సుమారు 245 మందితో ఆపరేషన్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యంగా రెండు ప్రదేశాలలో 600 ఇళ్ళను క్షుణ్ణంగా శోధించి సరైన పత్రాలు లేని 70 బైకులు, 6 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ఇళ్లను క్షుణ్ణంగా శోధించారు. ఈ సందర్భంగా నెల్లూరు టౌన్ ఇంచార్జ్, నెల్లూరు రూరల్ డిఎస్పీలు మాట్లాడుతూ.. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కఠినమైన ఆదేశాలు ఉన్నాయని, తమ డివిజన్ల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి, చట్టాలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తామని హెచ్చరించారు. పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారం వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్నవారు, రికార్డులు లేని అన్ని వస్తువులు, వాహనాలు, అక్రమమద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదకద్రవ్యాలు వంటి వాటిని గుర్తించి స్వాధీన పరుచుకోవడమే ఈ యొక్క కార్డెన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశమని వారు తెలియజేశారు. అంతేకాకుండా అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే వెంటనే



స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వేణుగోపాల్ రెడ్డి, సంతపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వైవి సోమయ్య, దర్గా మిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ రాజు, బాలాజీ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు, వేదయపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు, కోవూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పించేందుకు వైసీపీ కుట్ర

- నన్ను అప్రతిష్ట పట్టించేందుకు? అధికారపక్షంలోనే కొందరు తయారయ్యారు
- వెంగమాంబ వీడియో.. దీని వెనక నాటకదారులు, సూత్రధారులను, తేలుస్తా..
- అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా
- చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకుంటా..
- ఆడపడుచులంటే అపూర్వ గౌరవం.. నన్ను చులకన చేసేందుకే కుట్ర..
- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతలకు విఘాతం కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా వైసిపి కుట్ర చేస్తుందని ఆ కుట్రను ప్రభుత్వం తిప్పి కొట్టి, విఘాతం కల్పించిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించి, అందులో చలి కాసుకోవాలని వైసిపి నాయకులు యూట్యూబ్ ఛానల్స్‌ను, రౌడీ మూకలను ఉసిగొల్పుతోందని, అందుకు ఈ మధ్య జరిగిన సంఘటనలే నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా ఉదయగిరికి ఒక ఘన చరిత్ర ఉందని అలాంటి చరిత్ర కలిగిన ఉదయగిరి ఎమ్మెల్యే కావడం నా అదృష్టమని తెలిపారు. ఎంతో మంది రైతాంగం తో కూడుకొని కలిసిమెలిసి ఐకమత్యంగా, ప్రశాంతంగా ఉండే ఉదయగిరిలో కల్లోలం సృష్టించి చలికాచుకోవాలని, అక్కడ పాలన చేస్తున్న నన్ను అప్రతిష్ట పాలు చేయాలని, అధికార పక్షంలోనే కొంతమంది నాయకులు పతిపక్షంగా తయారై నాపై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారన్నారు. వాటన్నిటిని ఎదుర్కొంటున్న నన్ను చూసి ఓర్వలేక ఆడపడుచులను అడ్డం పెట్టుకొని నిందలు వేయాలని చూస్తున్నారన్నారు. నేనేంటో నా కుటుంబానికి నియోజకవర్గ ప్రజలకు తెలుసునని ఆకాశంపై ఉమ్ము వేస్తే తిరిగి పైన పడుతుందని తెలుసుకోవాలన్నారు. నాపైన నిరాధారమైన ఆరోపణలు చేసిన వెంగమాంబ, సెప్టెంబర్ నెలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామానికి వెళ్లిన క్రమంలో, అక్కడ పలకరించి, పరిచయమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తోపాటు తనపై హర్షనీయంగా మాట్లాడిందన్నారు. ఆమె ఆహాభావాలను గమనించి అభినందించానన్నారు. ఈ క్రమంలో పార్టీకి ప్రజలకు సేవ చేయాలని ఉందని తెలపడంతో, ఆమె సేవలను అంగనవాడి పిల్లలకు అందించాలని తెలిపానన్నారు. మూడు రోజులు పాటు తిరిగి అంగనవాడీ డేటా కార్యాలయంలో ఇచ్చిందన్నారు. విజయవాడలో ఆమెను ఉపయోగించి కుట్రకు ప్రయత్నం చేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మంచి చేయాలనుకోవడం కూడా, తప్పైందని, ఇలా జరుగుతుందనుకోలేదన్నారు. ఆడపడుచు విషయం కాబట్టి, అక్కడితో వదిలి వేశానని తెలిపారు. ఇలాంటి కుట్రలకు భయపడేది లేదని, దీని వెనుక ఎవరు ఉండేది, తెలుస్తానని, తన దగ్గర కూడా ఆధారాలు ఉన్నాయని, ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. మీడియా ప్రతినిధులు కూడా జరిగిన విషయాన్ని క్షణ్ణంగా తెలుసుకుని ప్రచారం చేయాలన్నారు. అడ్డదిడ్డంగా, ఇష్టం వచ్చినట్లు రాతలు రాస్తే చూస్తూ ఊరుకోబోనని, అటువంటి వారిపై చట్టపరంగా వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి చైర్మన్ పొన్నబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు, చేజర్ల మల్లికార్జున, మద్దసాని వెంకటేశ్వర్లు, సోమశిల ప్రాజెక్టు ఉపాధ్యక్షులు మధుమోహన్ రెడ్డి, మండల కన్వీనర్లు, సిహెచ్ బయన్న, చంద్ర మధుసూదన్ రావు, తిరుమలరెడ్డి, చంద్రబాబు నాయుడు రైతు అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు, వెంగప నాయుడు, మహిళా నేతలు తదితరులు ఉన్నారు.

## అంధకారంలో జేఆర్ సన్ సిటీ లే అవుట్

### వీధిలైట్లు వెలగకపోవడంతో మందుబాబులకు అడ్డా



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** స్థానిక టోల్ ప్లాజా సమీపంలో ఉన్న జే ఆర్ సన్ సిటి లే అవుట్‌లో గత 2 సం.లుగా వీధి లైట్లు వెలగకపోవడతో అంధకారంలో నివసించ వలసి వస్తుందని, గతంలో ఎన్ని సార్లు అధికారులకు విన్నవించుకన్నా ఫలితం లేకుండా పోయిందని లేఅవుట్‌లో నివసిస్తున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే నివాస గృహాలు తక్కువగా ఉన్న సదరు లే అవుట్‌లో పాముల బెడద ఎక్కువగా ఉండడంతో రాత్రి పూట బయటకు రావాలంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని రావలసి వస్తుందన్నారు. దీనికి తోడు చీకటిగా ఉండడంతో ఈ లేఅవుట్ మందు బాబులకు అడ్డాగా మారింది. సాయంత్రం 7గంటలు మొదలు కొని రాత్రి 11గంటల వరకు వీరి ఆగడాలకు అంతే ఉండదని, కొన్ని సార్లు వారు గొడవ పడుతూ పెద్ద పెద్దగా కేకలు వేసుకోవడం, కొట్టు కోవడం జరుగుతుందని, అటువంటి పరిస్థితులలో ఏ క్షణం లో ఏం జరుగుతుందనే భయంతో నిద్రలేని రాత్రులు గడపవలసి వస్తుందన్నారు. ఆదివారం అయితే మందుబాబుల ఆగడాలు మితిమీరి పోతుంటాయని వాపోతున్నారు. బుచ్చి నగరపంచాయతిగా ఏర్పడడంతో ఇప్పటికైనా కమీషనర్, అధికారులు చొరవ తీసుకొని ఈ లేఅవుట్‌లో వీధి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా లేఅవుట్ వాసులు కోరుకుంటున్నారు. అదేవిధంగా పోలీసువారు ఈ లేఅవుట్ పై నిఘా ఉంచి తమను మందుబాబుల బాధ నుండి కాపాడాలని వేడుకొంటున్నారు.

## ఎస్ఈఐఎల్ ఎనర్జీకి కొత్త కార్యాలయం

### ప్రాజెక్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జన్మే జయ మహా పాత్ర



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ విజయవాడలో తన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించింది. ఈ కార్యాలయాన్ని ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జన్మేజయ మహాపాత్ర వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎస్ఈఐఎల్ ఎనర్జీకి ఆంధ్రప్రదేశ్ కీలక రాష్ట్రంగా ఉందన్నారు. సంస్థకు చెందిన మొత్తం 2,640 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో గణనీయమైన భాగం రాష్ట్రంలోని పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు వినియోగించబడుతుందన్నారు. కొత్త కార్యాలయం ద్వారా రాష్ట్రంలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఉనికి మరింతబలోపేతమై, వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడానికి సహకరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని విద్యుత్ వృద్ధి ప్రగతికి మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కార్యకలాపాలకు కీలక కేంద్రంగా మారి వినియోగదారులకు విశ్వసనీయమైన, స్థిరమైన విద్యుత్ సరఫరాను సహాయపడుతుందని తెలిపారు. భద్రత, విశ్వసనీయత, స్థిరత్వంపై ప్రత్యేక దృష్టితో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ భారత విద్యుత్ రంగంలో ప్రముఖ సంస్థగా నిలిచిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ విస్తరణ రాష్ట్రం, రాష్ట్ర ప్రజల పట్ల ఎస్ఈఐఎల్ ఎనర్జీ యొక్క నిబద్ధతను స్పష్టంగా తెలియజేస్తుందన్నారు.

## నాగరాజు కుటుంబానికి ఆర్థిక సాయం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా సైదాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కుంచం నాగరాజు, అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు మృత్తునికి ముగ్గురు ఆడపిల్లలు వీరు అంత చిన్న వయసు వారు కుటుంబానికి పెద్ద దిక్కు చనిపోవడంతో ఆ కుటుంబానికి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పదివేలు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శేషు, ఎంఈఎఫ్ సైదాపురం అధ్యక్షుడు చిరంజీవి, ఎంఈఎఫ్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ సైదాపురం మండల అధ్యక్షుడు గంగాధర్, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పెంచలయ్య, గౌరవ అధ్యక్షుడు పెంచలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈశ్వర్, జడ్పీ డ్రైవర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకిరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ వింజమూరు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు పంచాయితీ చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాలు చేపట్టింది ప్రోక్లైన్ సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తుంది పరిసరాలను పరిశుభ్రం చేసేందుకు పిచ్చి మొక్కలను తొలగించడం. జంగిల్ క్లియరెన్స్ తదితర కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు మేలు చేకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ ఈఓ కె.రామారావు తెలిపారు. అందులో భాగంగానే శనివారం ఫాగింగ్ కార్యక్రమాన్ని జరిపించారు. పంచాయతీలో దోమలు వృద్ధికాకుండా నియంత్రణ కార్యక్రమాలను చేపట్టారు. ఎస్టీ కాలనీ బీసీ కాలనీ తదితర ప్రాంతాల యందు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వింజమూరు పంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి సర్పంచ్ ఎం.సుజనలు పరిశీలించారు.

## సిఐటియు మహాసభలో ఆత్మకూరు నేతల గళం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విశాఖ పట్టణంలో జరుగుతున్న అఖిలభారత సిఐటియు మహాసభల్లో ఆత్మకూరు సిపిఎం, సిఐటియు నాయకులు పాల్గొని తమ గళం విన్పించారు. ఆత్మకూరునుండి పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు జిల్లా నాయకుడు జి.వి.శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో పలువురు తరలివెళ్ళిన విషయం విధితమే. డేవిడ్‌రాజు, శివప్రసాద్‌లు ఈసభల్లో శ్రామిక,కర్షక సమస్యలను ప్రస్థావించారు. శ్రామిక ఉత్సవ్‌లో ఆత్మకూరు నేతల ప్రదర్శనలకు శ్రంశలు లభించాయి. ఆత్మకూరు ప్రాంతంలో సిఐటియు, సిపిఎం చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజాసమస్యలపై అలుపెరుగని రాజీలేని నిరంతర పోరాటాలు సాగిస్తున్నామని వారు సభలో వివరించారు. ఈ అఖిలభారత మహాసభలు తమ పోరాటాలకు మరింతగా మార్గదర్శకంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

# నెల్లూరు జిల్లా అభివృద్ధి వీపీఆర్‌తో సాధ్యం

*(మొదటి పేజీ తరువాయి)*

అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాసేవే లక్ష్యంగా 2017లో ఉదయగిరి ప్రాంతం నుంచి విపిఆర్ అమృత ధార ప్లాంట్ ప్రారంభించామని, ఇప్పటికీ మా సంస్థ ఆధ్వర్యంలోనే మెయింటెనెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రామకోటారెడ్డి, ఉషమ్మ దంపతుల కుమారుడు ఈ ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయమని ఎన్నికల సమయంలో అడిగారని, ఆ మేరకు ప్లాంట్ ప్రారంభించామన్నారు. మెట్ట ప్రాంత గ్రామీణుల కోసం విపిఆర్ నేత్ర ప్రారంభించామని, ఇప్పటివరకు 12వేల మందికి కంటి పరీక్షలు చేసి 7వేల మందికి అద్దాలు అందజేశారన్నారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కావలి నియోజక వర్గ అభివృద్ధి కోసం ఇప్పటివరకు దాదాపు 480 కోట్లు తీసుకువచ్చారని, ఒక కావలి పట్టణంలోనే 212 కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారి సంక్షమానికి కృషి చేసిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా ఎక్కడ ఎలాంటి సమస్యలున్న పరిష్కరిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు లాంటి ముఖ్యమంత్రి దొరకడం రాష్ట్ర ప్రజల అదృష్టమని, నిత్యం ప్రజా సంక్షమం కోసం తపిస్తుంటారని చెప్పారు. ఆయన సారధ్యంలో పార్టీలో పని చేయడం గర్వంగా ఉందని, ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో మంచి జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాక్షస పాలన నుంచి రామరాజ్యంలోకి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేణు రెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆయన నమ్మే వెంకటేశ్వర స్వామి తీసుకు వచ్చారని అన్నారు. దేవుడు ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన సారాధ్యంలో ఎమ్మెల్యే గారు ఉండడం మా అదృష్టం అన్నారు. లక్ష కోట్ల విలువైన పిపిసిఎల్ కంపెనీ నెల్లూరు జిల్లాకు రావడంలో విపిఆర్ కృషి ఎనలేనిది అన్నారు. ఇతర ఎంపీలు బిపిఆర్‌ని విమర్శించిన తమ ప్రాజెక్టును



తీసుకెళుతున్నారని వ్యాఖ్యానించిన దేనికి ఆధారకా డీపీసీఎల్ జిల్లాకు తీసుకువచ్చారన్నారు. నేడు బిపిసిఎల్‌తో పాటు ఇండోసోల్ కంపెనీ ఈ ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. మంత్రి నారాయణ కృషి, వేమిరెడ్డికి ప్రభాకర్ రెడ్డి నాయకత్వం వల్ల కావలిలో 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో పైప్ లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ రోజు కావలి నియోజకవర్గంతోపాటు జిల్లా వ్యాప్తంగా కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు, సిమెంట్ రోడ్లు, కాలువలు జరుగుతున్నాయంటే సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వమే కారణమన్నారు. అదేవిధంగా ఈరోజు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా నిరంతరం ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఒక్క గంట కూడా ఖాళీగా ఉండరని, జిల్లాలో అభివృద్ధి అంటూ జరిగితే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వల్లేనన్నారు. కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి కావలి ఏఎంసి చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ జిల్లా పార్టీ ట్రెజరర్ కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి, టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన నాయకులు గుడిహరి రెడ్డి, విపిఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శంకర్, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కావలి టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులుగా దేవరకొండ శ్రీనివాసులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షునిగా దేవరకొండ శ్రీనివాసులుని నియమించారు. ఆదివారం కాపు నేతలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించి అనంతరం కావలి ముసునులో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం చేరుకున్నారు. అనంతరం నూతనంగా నియమితులైన దేవరకొండ శ్రీనివాసుల్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని యాపిల్ మాలతో ఘనంగా

## ఎమ్మెల్యేను సత్కరించిన కాపు, టీడీపీ నేతలు

సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ పార్టీ బలోపితానికి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని దేవరకొండ శ్రీనివాసులు పట్ల ప్రజాసేవ భావనతో పని చేస్తారని ఆకాంక్షస్తున్నానని తెలిపారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేదానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీకి విధేయత కలిగి కట్టుబడి ఉండి పార్టీ సిద్ధాంతాలు, పార్టీని బలోపేతం చేసేందుకు సర్వశక్తులు వడ్డీ ప్రయత్నం చేస్తానని, రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం, మైనారిటీ వర్గాల సంక్షమమే సీఎం లక్ష్యం

- డాక్టర్ అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ శంకుస్థాపన ? కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- అబ్దుల్ కలాం పేరులోనే ఓ ప్రేరణ ఉంది
- ముస్లిం వర్గాల కోసం ఇంత పెద్ద స్కూల్ నిర్మించడం గొప్ప విషయం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పేద ముస్లిం మైనార్టీ వర్గాల సంక్షమ అభివృద్ధి ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని పరమేశ్వరి నగర్‌లో ఉన్న వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మించ తలపెట్టిన డాక్టర్ అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీ ధర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్, మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ అబ్దుల్ కలాం ఇంటర్నేషన్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలాం పేరు పాఠశాలకు పెట్టడమే ఒక చరిత్ర అని కొనియాడారు. నెల్లూరులోని పేద ముస్లిం, మైనారిటీ వర్గాల పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంత



పెద్ద స్కూల్ నిర్మించాలని అనుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ స్కూలు నిర్మించాలని అనుకోవడం, అందుకు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అంగీకరించడం సంతోషకరమన్నారు. ఇంటర్మీడియట్ వరకు ఉన్న పాఠశాల.. కాలేజ్ స్థాయికి వెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి ముస్లిం మైనారిటీ వర్గాలంటే అమితమైన ప్రేమానురాగాలు అని అన్నారు. ముస్లింల అభ్యున్నతి కోసం పని చేస్తున్నారని చెప్పారు. ఇమామ్ లకు 10 వేలు, మౌజమ్ లకు 5 వేలు అందిస్తున్నారని, హజ్ యాత్రకు వెళ్ళే వారికి 1 లక్ష ఆర్థిక సహాయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : ఎస్ఐ




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సంగం రోడ్డు కూడలిలో ఆదివారం సాయంత్రం పొదలకూరు ఎస్ఐ హనీఫ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. హెల్మెట్ ధరించకుండా వెళ్తున్న ద్విచక్ర వాహన దారులకు చలానాలు విధించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించుటపై అవగాహన కల్పిస్తూ, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని, ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదల్లో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న పండగలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఆనందంగా పండగ జరుపుకోవాలని, అలాగే మండలంలో ఎక్కడైనా పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా పేకాట, కోడి పందాలు, ఆ సాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై పోలీసు నిఘా గట్టిగా ఉంటుందని, గ్రామస్తులు కూడా సమాచారన్ని అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది షరీఫ్, మస్తాన్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసాద్ పదవీ విరమణ అభినందన సభ




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో 37 సంవత్సరాలుగా విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన కెవిఆర్ ప్రసాద్ సేవలు అభినందనీయమని బి – కెనల్ సబ్ డివిజన్ డీఈ విజయ భాస్కర్ రెడ్డి, గంగవరపు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని నెల్లూరు క్లబ్‌లో పదవీ విరమణ సందర్భంగా కెవిఆర్ ప్రసాద్ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగవరపు వేణు మాట్లాడుతూ కే.వి.ఆర్ ప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా బి– కెనాల్ సబ్ డివిజన్, నెల్లూరు సెంట్రల్ డివిజన్ లో పని చేస్తూ గతనెల పదవీ విరమణ చేశారన్నారు. క్షత్రస్థాయి నుంచి ఎదిగి అవిశ్రాంతంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించారన్నారు. అనంతరం ప్రసాద్, రాజ్యలక్ష్మ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందన తెలియజేశారు. అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి అందరి మనల్ని పొందిన ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో డీఈ శంకర నారాయణ, ఈఈ అనీల్ కుమార్ రెడ్డి, ఏఈ పార్ధ సారథి, రిటైర్డ్ ఎస్ఐ కృష్ణమోహన్, గోపాల్, చంద్ర, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులు తమ లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పెన్షన్ తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ దారులు సర్వీస్ పెన్షనర్లు ఫ్యామిలీ పెన్షనర్లు తమ పెన్షన్ పొందేందుకు అవసరమైన లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలని పెన్షన్ దారుల సంఘ సభ్యులు భృంగి సుధాకర్ తెలిపారు. పెన్షన్ పొందుతున్న వారు ఫిబ్రవరి 28వ తేదీ లోపు తాము జీవించి ఉన్నట్లు తెలిపే ధ్రోపత్రాన్ని అందజేయాలన్నారు. ఈ పత్రాన్ని నెల్లూరులోని ట్రెజరీ కార్యాలయంలో కానీ అలా వీలు కాని వారు కావలి నెల్లూరు సబ్ ట్రెజరీ కార్యాలయాలలో అందజేయ వచ్చునన్నారు మీరు వెళ్లే సమయంలో ఆధార్ కార్డు సెల్ఫోన్ పిపిఓ నెంబర్ బ్యాంక్ అకౌంట్ నంబర్ తప్పక తీసుకుని వెళ్లాలని తెలిపారు. గడువు లోపల అందజేయని వారికి తదుపరి నెల నుండి పెన్షన్ నిలిపివేయబడుతుందని గోసు కామాక్షయ్య తెలిపారు.

# చదువే సమాజంలో గౌరవం పెంచుతుంది : మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** చదువే సమాజంలో అందరికీ గౌరవం పెంచుతుందని.. ఆ చదువు వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించి నప్పుడే నా లక్ష్యం నెరవేరుతుందన్నారు. పరమేశ్వరి నగర్ ప్రాంతంలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న డా.ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆదివారం మంత్రి పాల్గొన్నారు. శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నెల్లూరు సిటీ పరిధిలో సుమారుగా 94 వేల ఇల్లులు ఉన్నప్పటికీ 84 వేల ఇంటింటికి తిరగడం జరిగిందన్నారు. అప్పుడే పేదలకు నాణ్యమైన విద్యను అందిం చాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. తాను కటిక పేదరికం నుంచి వచ్చిన వాడినని పేదరికం విలువ తెలుసని, తన గురువు నారాయణమూర్తి ద్వారా ఫౌండేషన్ ఏర్పడిందని ఆయన తెలిపారు. నగరంలోని 15 పాఠ శాలలను అభివృద్ధి చేసే విధంగా పలువురు దాతలు సహకారం తీసుకో వడం జరిగిందన్నారు. అందులో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, డిఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ నుంచి సుధాకర్ రెడ్డి, డాక్టర్ భాస్కర్, సీఎం రమేష్, రెడ్డి ల్యాబ్స్, టీవీఎస్ కంపెనీ నుండి సహకారం తీసుకోవడం జరిగిందన్నారు. నెల్లూరు నగరంలో సుమారు 200కోట్ల రూపాయలతో పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తాను చదివిన విఆర్ పాఠశాల అభివృద్ధికి తమ కూతురు షరిణీ మరియు ఎన్సిసి గ్రూపులు సహాయ సహకారాలు అందించారన్నారు. అబ్దుల్ కలాం ఇంటర్నే షనల్ పాఠశాలను కూడా తన కూతురు షరిణీ సహాయంతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నారాయణ విద్యాసంస్థలలో సుమారు ఏడు లక్షల మంది విద్యను అభ్యసిస్తున్నారని 50వేల మంది వరకు ఉద్యోగస్తులు ఉన్నా రని ఆయన తెలిపారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు 20 కోట్ల రూపా యల వరకు ఖర్చు అవుతుందని దానిని ఎన్సిసి గ్రూపు డిజైన్ చేసిందని ఆయన తెలిపారు. కావలసిన నిధులను సిఎస్ఆర్ ఫ్రెండ్స్ ద్వారా సమ కూర్చడం జరుగుతుందన్నారు. పది రోజుల క్రితం రోడ్డు మార్గాన్ని వెళుతూ అబ్దుల్ అజీజ్‌తో ఈ డివిజన్ అభివృద్ధిపై చర్చించడం జరిగింది అన్నారు. స్కూలు ఏర్పాటుకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సహకారం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ఎప్పటినుంచో నిరాదరణకు గురై ఉన్న స్థలంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. దీనికి సంబంధించిన నిధులను సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మంత్రి నారాయణ సమకూర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు. పేద బిడ్డల భవిష్యత్తు విద్యతో సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆస్తులు విషయంలో తేడాలు ఉండవచ్చు కానీ విద్య విషయంలో అందరు సమా నమేనని ఆయన అన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వక్ఫ్ స్థలంలో ఇంటర్ నేషనల్ స్కూల్ నిర్మించాలన్న ఆలోచన చాలా గొప్పదని.. అబ్దుల్ కలాం పేరు పెట్టడం అభినందనీయమన్నారు. మైనారిటీలు అంటే సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక అభిమానం అన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు ప్రజలకి మంత్రి నారాయణ ఇచ్చినవరం వక్ఫ్ స్థలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు అని, మంత్రి నారాయణ సిటీ నియోజకవర్గానికి శాశ్వత ఎమ్మెల్యే అని తెలిపారు. వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరుకి శాశ్వత ఎంపీ అని, వీఆర్ హైస్కూల్‌ని అత్యద్భు తంగా తీర్చిదిద్దారన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలోనే బారాషహీద్ దర్గా అభివృద్ధి చెందిందని, రూరల్‌లో వైఎస్సార్సీపీ పాలనలో గురుకుల పాఠశాల అభివృద్ధి అటకెక్కిందన్నారు. దాని అభివృద్ధికి 10కోట్ల నిధులు సమకూర్చాలని కోరుతున్నాని, విద్యార్థి నేతగా ఉన్నప్పటి నుంచే నారాయణ నాకు తెలుసు అని, తొలిచందాగా నాకు 25 రూపాయలు ఇచ్చారన్నారు. పేదరికం గురించి నారాయణకి తెలిసినట్టు నెల్లూరులో ఏ రాజకీయనేతకు తెలీదన్నారు. మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి కుటుంబాల ప్రజా సేవ అజరామరం అని తెలియజేశారు. ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా స్కూల్ సిద్ధకాబోతోందని, పేదలకోసం మంచి ఆలోచన చేసిన మంత్రి నారాయణకి ధన్య వాదాలు తెలిపారు. నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం పేరుతో ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయటం సంతోషకరంగా ఉందని, సిటీ లోని ప్రభుత్వ హైస్కూల్స్ రూపు రేఖలు మార్చేస్తున్న మంత్రి నారాయణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాసనమండలి మాజీ చైర్ప ర్సన్ షరీఫ్ మాట్లాడరు. మైనారిటీల సంక్షమానికే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఎన్నడూ లేని విధంగా వక్ఫ్ స్థలంలో స్కూల్ నిర్మించటం శు భపరిణామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్ నెలకొల్పాల న్నారు. మంత్రి కూతురు పొంగూరు షరణి మాట్లాడరు.. మానాన్న పేద కుటుంబం నుంచి వచ్చారని, పేదల కష్టాలు నాన్నకు బాగా తెలుసన్నర్ను, చదువును మించిన ఆస్తిలేదన్నది నాన్న నమ్మకం అని, చదువే మా నాన్న అభివృద్ధికి దోహద పడిందన్నారు. ఎన్నికల ప్రచారంలో చాలా మంది పేదపిల్లల ఇబ్బందులు గమనించానాని, నాన్న తలపెట్టిన మహాయజ్ఞంలో భాగస్వామిని కావటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వీఆర్ హైస్కూల్ ఆధునీకరణలో పాలుపంచుకొన్నానాని, సిటీ లోని మరో 14 స్కూళ్ల ఆధునీక రణకు నా వొంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ హసీనా, మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్, పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అంబాపురంలో సీపీఎం శాఖ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ


**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 31 డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సురేంద్ర పెంచలయ్య సహకారంతో అంబాపురం అరుంధతివాడ బ్రహ్మంగారి గుడి గిరిజనులకు,నిరుపేద పిల్లలకు 100 మందికి బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా 31 డివిజన్ శాఖ కార్యదర్శి బి.నాగేశ్వర్ రెడ్డి సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అంబాపురం అరుంధతి వాడలో మరియు గిరిజనులకు దాతల సహకారంతో వందమంది పిల్లలకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో ఎక్కువమంది దళితులు గిరిజనలు రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు ప్రస్తుతం పండగలు వస్తున్నాయి కట్టుకునేందుకు బట్టలు కూడా లేని పరిస్థితి నిత్యవసర వస్తువులు బియ్యం పంపిణీ చేసేందుకు మరి కొంతమంది దాతలు ముందుకు రావాలని వారు కోరడం జరిగింది. ప్రభుత్వం వీరికి పండగల సందర్భంగా ఆయన నిత్యవసర వస్తువులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సొంత ఇల్లు సైతం చాలా



మందికి లేవు ప్రభుత్వం వెంటనే వీరికి గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కండే కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, నాగా సురేందర్ రెడ్డి, పెంచలయ్య,ఆదిలక్ష్మ, పవన్, సంతోష్ పాల్గొన్నారు.

# పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సంస్థ 6వ వార్షికోత్సవ వేడుకలు





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సంస్థ 6వ వార్షికోత్సవంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని దర్గామిట్ట మెయిన్ రోడ్ వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కొగిలి రమేష్ రాజు మాట్లాడుతూ.. పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సంస్థ 6వ వార్షికోత్సవంలో భాగంగా గడిచిన ఆరు సంవత్సరాల నుండి మొదటి సంవత్సరం 109, రెండో సంవత్సరం 87, మూడో సంవత్సరం 97, నాలుగో సంవత్సరం 76, ఐదో సంవత్సరం 80 మందితో రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించి నేటి 150కి మందికి పైగా రక్తం అందించటం జరిగిందని తెలియజేశారు. అనంతరం సంస్థ అధ్యక్షులు వేంకట సూర్య మాట్లాడతూ.. రక్తదానం చేయండి ప్రాణదాతగా నిలవండి అనే నినాదంతో మా సంస్థ ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. 6వ వార్షికోత్సవం పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. దాతలు ఇచ్చిన రక్తదానాన్ని రెడ్ క్రాస్ సొసైటీకి అందించామని తెలిపారు.అదేవిధముగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, ట్రెజరర్ శ్రీకాంత్ మరియు సభ్యులు ధనలక్ష్మ, అఖిల, సురేష్, ప్రేమ్ సాయి, అభిషక్, సతీష్, అష్రఫ్, బాలాజీ, ప్రకాష్, ప్రశాంత్, మన్నెం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్‌లో జన్మదిన వేడుకలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఎన్‌కెఆర్ మీట్ మార్ట్ అధినేత నీలం కృష్ణ రెడ్డి జన్మదిన సందర్భంగా షేక్ ఇర్ఫాన్ సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ వికలాంగులు, అనాథలు వృద్ధుల వసతి గృహము నందు ఎన్‌కెఆర్ చేతుల మీదుగా కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నయమతుల్లా, సాజిద్, ఖలీద్, మున్వర్, సాహిల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాసిలిలో నూతన త్రాగునీటి బోరుపనులకు శ్రీకారం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలి గ్రామంలో ఒక త్రాగునీటి బోరు ఏర్పాటుకు ఆదివారం మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి భూమిపూజ చేశారు. నెల్లూరు-ముంబాయి రహదారినుండి వాసిలి గ్రామంలోకి వెళ్ళే మార్గంలో ప్రజల త్రాగునీరు, ఇతర వినియోగార్ధం నీరులేక ఇబ్బందిపడుతున్నారు. ఈవిషయాన్ని చౌదరి రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన జిల్లా పరిషత్ నిధులను బోరు ఏర్పాటుకు మంజూరుచేయించారు. దాంతో ఆదివారం బోరు వేసేందుకు చౌదరి భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈబోరు వేయడం వలన తమ దాహార్తితీరుతుందని ఆప్రాంత ప్రజలు హర్షం వ్యక్తంచేస్తూ నిధులు మంజూరుచేయించిన మంత్రి ఆనంకు, కృషిచేసిన టిడిపి అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏయి సుదర్శన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జనతా వారధి కార్యక్రమం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రతి సోమ వారం జనతా వారధి కార్యక్రమం బీజేపీ జిల్లా కార్యాలయంలో జరు గును. మీ సొంత మండలలో ప్రజా సమస్యల గురించి అర్జీ రూపంలో, నేడు ఉదయం 9:00 గంటలకి రావలసిందిగా మనవి. మీ సమస్యల గురించి నెల్లూరు బీజేపీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ జిల్లా, రాష్ట్ర నాయకులతో కలిసి నెల్లూరు జిల్లా కలెక్టర్‌ని కలవడం జరుగుతుంది.

# నత్త నడకన వెలుగొండ పూర్తి అయ్యేది ఎన్నడో..





**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలతోపాటు మెట్ట ప్రాంతాలను అభివృద్ధి వైపు నడిపించాలంటే ఆయా ప్రాంతాల్లో పుష్కలంగా సాగునీటి వనరులు అందుబాటులోకి తీసుకురావాలని 2004లో అప్పటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి సంకల్పించారు. అందులో భాగంగానే జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు వెలుగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును నియోజకవర్గ పరిధిలోని వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లిలో రిజర్వాయర్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. వెంటనే టెండర్లు వేయగా ఎంఆర్‌కేఆర్ కంపెనీ వారు పదకొండు వందల కోట్లకు టెండర్ దక్కించుకున్నారు. ఈ ప్రాజెక్టును సత్వరమే ప్రారంభించాలని 2004లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అప్పటి నుండి 2009 వరకు శరవేగంగా పనులు సాగాయి. ఆయన మరణాంతరం పనులు నత్తనడక తలపించాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కొంత మేర పనులు పూర్తి కాగా, మరికొంత మేర 68శాతం ప్రాజెక్టు పనులు పూతయ్యాయి. ఈ ప్రాజెక్టును రెండు టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో, 1650 మీటర్ల పొడవుతో, 32 మీటర్ల ఎత్తులో నిర్మాణం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ భాగాన మిగులు జలాలను నల్లమల, సాగర్ నుంచి 139 కిలోమీటర్ల పొడవుతో తవ్విన కాల్వ ద్వారా నీరు వస్తుంది. శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ భాగాన కొల్లాం ప్రాంతంలో హెడ్ రెగ్యులేటర్నుంచి రెండు సొరంగాల ద్వారా నల్లమల, సాగర్ రిజర్వాయర్‌లో నిల్వ చేసి, అక్కడ నుండి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో 4,47,300 ఎకరాలకు సాగునీరు, 15.25 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఈ రిజర్వాయర్ నుండి 3.98 కిలోమీటర్ల మేర ఉప కాలువ తవ్వి, తద్వారా గండిపాలెం ప్రాజెక్టుకు నీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే వరికుంటపాడు, ఉదయగిరి, దుత్తలూరు, మర్రిపాడు మండలాలకు సాగు, తాగునీరు అందుతుంది. అయితే ప్రస్తుతం ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి పనులు త్వరతగతిన పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# వేమిరెడ్డి దంపతులను సన్మానించిన టీడీపీ నాయకులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయడు ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలను కోవూరు నియోజకవర్గ టీడీపీ రైతు సంఘ అధ్యక్షులు పల్లంరెడ్డి సురేష్‌రెడ్డి, యల్లాయపాలెం, గుండాలంపాలెం సొసైటీల అధ్యక్షులు ఏకొల్లు వంశీధర్ రెడ్డి, బద్వేలు వినీల్ రెడ్డి గార్లు భారీ గజమాలలతో ఘన సన్మానం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గార్లను సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. వేమిరెడ్డి దంపతుల సారధ్యంలో కోవూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధికి చెందుతుందని కొడవలూరు మండల టీడీపీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపి ప్రభాకర్ రెడ్డి గార్లు నాయకత్వంలో టిడిపి బలోపేతం కృషి చేస్తామనన్నారు. తమపై కొడవలూరు టిడిపి



నాయకులు చూపుతున్న అభిమానానికి వేమిరెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టీడీపీ యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# మూలాపేటలో హ్యాపీ సండే



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హ్యాపీ సండే అనే వినూత్నమైన కార్యక్రమాన్ని స్థానిక మూలాపేట ఈ ఎస్ఆర్ఎం పాఠశాల ప్రాంతంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ వైఓ నందన్‌లు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వేదిక ద్వారా నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా వేదికపై చిన్నారులు, పెద్దలు చేసిన సినీ నృత్యాలు ప్రేక్షకులను హోరెత్తించి కేరింతలు పెట్టించాయి. జబర్దస్త్ కార్యక్రమం మిమిక్రీ ఆర్టిస్ట్ చందు, మూలపేట స్టూడెంట్స్ డిజె డాన్స్ జోన్ అకాడమీ వంశీ మాస్టర్, కరిముల్లా డాన్స్ టీం, పవన్ డాన్స్ టీం, పాడ్ ప్లేయర్ సాయి, శ్రీను మిమిక్రీ, దీక్షత, రక్షత, రిషిక, కనిష్కల,తన్వి, దక్షత క్లాసికల్ డాన్స్‌లు అలరించాయి. అనంతరం ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆలోచనలతో రూపొందించిన ఈ కార్యక్రమం మంచి ఆదరణ పొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి ఆదివారం నగరంలోని వివిధ ప్రాంతాలలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక ప్రజలను అలరించనున్నామని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. మంత్రి నారాయణ ఆలోచనల మేరకు రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా దైనందిన జీవితంలో వారం మొత్తం చేసిన శ్రమను మర్చిపోయి ఉల్లాసంగా గడిపేందుకు హ్యాపీ సండే కార్యక్రమం ఉపయుక్తమవుతుందని తెలిపారు. వినూత్నమైన హ్యాపీ సండే కార్యక్రమాన్ని అమలు చేసి విజయవంతంగా నిర్వహించబోనున్నామని కమిషనర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, టిపిఆర్ఓ వాసుబాబు, వార్డు సచివాలయం కార్యదర్శులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యఅన్నదానంకు లక్ష విరాళం

**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పెంచలకోన క్షేత్రంలోని శ్రీవారి నిత్యఅన్నదాన పథకంకు పొదలకూరు మండలం చిట్టేపల్లి గ్రామానికి చెందినమోదేపల్లి కృష్ణప్రసాద్ తన సతీమణి రాధ, కుమారుడు మోదేపల్లి జయసింహ పేర్ల మీదుగా రూ.1,00,116లు నగదు రూపంలో ఆదివారం కార్యాలయం సిబ్బందికి అందజే శారని దేవస్థానం ఏసి అండ్ ఈఓ తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో శేషవస్త్రం, స్వామివారి దర్శనం తోపాటు తీర్థప్రసాదాలను అందజేయడం జరిగిందని దేవస్థానం ఉప కమీషనర్ అండ్ కార్యనిర్వహ ణాధికారి పొరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.



# రంగడికి వైభవంగా రాపత్తు ఉత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో ఆదివారం రాపత్తు ఉత్సవం వైభవంగా జరిగింది. ఉదయం ధనుర్మాసం పూజలు, తిరుప్పావై సేవాకాలం, శాత్తు ముర్రై, విశేష పూజలు జరిగాయి. రాపత్తు ఉత్సవంలో శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి ఉత్తర ద్వారం గుండా విచ్చేశారు. అనంతరం రాత్రి ప్రాకార ఉత్సవం జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# విశ్రాంత విఆర్ఓ సత్యం నేత్రదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** తాను మరణించినా, మరో ఇద్దరు కార్నియా అంధులలో సత్యనారాయణ జీవించి ఉంటారని కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ పేర్కొన్నారు. కావలి పట్టణం రాజా వీధికి చెందిన విశ్రాంత గ్రామ రెవిన్యూ అధికారి (విఆర్ఓ), రెడ్‌క్రాస్ జీవిత సభ్యులు అన్నలూరు వెంకట సత్యనారాయణ (63) శనివారం రాత్రి మరణించారు. గత 25 సంవత్సరాలనుండి రెడ్‌క్రాస్ జీవిత సభ్యునిగా కొనసాగుతున్న సత్యనారాయణ గతంలోనే తన నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాన్ని రెడ్‌క్రాస్‌కు అందజేశారు. వారి కుమారుడు శశికిరణ్, సమీప బంధువు కళ్యాణ్‌లు అందించిన సమాచారం మేరకు రెడ్డి క్రాస్ నేత్రదాన విభాగం సభ్యులు నేత్రదాన ఏర్పాట్లు చేశారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేసిన నేత్రాలను కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు. ఇది కావలి రెడ్‌క్రాస్ ద్వారా జరిగిన 159వ నేత్రదానమని కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి పేర్కొన్నారు. సత్యనారాయణ భౌతికకాయాన్ని కావలి తహసీల్దార్ శ్రావణ్ కుమార్, కొండాపురం మండల తహసీల్దార్ మలిశెట్టి సురేష్ బాబు, జిల్లా గణాంక అధికారుల సంఘం కార్యదర్శి రసపుత్ర రమేష్ సింగ్, రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, పలువురు రెవిన్యూ శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సందర్శించి నివాళులు అర్పించారు.

# రహదారికి మరమ్మత్తులు చేయించండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చాకలి కొండ గ్రామానికి వెళ్లే రహదారి మార్గం గుంతలమైన అసౌకర్యంగా తయారైంది. ఈ రహదారి మార్గాన్ని మరమ్మత్తులు చేయించడం లేదా నూతన మార్గాన్ని ఏర్పాటు చేయడము చేయాలని ఆయా గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు. వింజమూరు నుండి చాకలికొండ వెళ్లే రహదారి బత్తిన వారి పల్లి గ్రామానికి దిగువ నుండి మూడు కిలోమీటర్లు తారు రోడ్డు గుంతల మయమై ఇబ్బందికరంగా ప్రయాణం చేయాల్సివస్తుంది. అడుగడుగునా గుంతలతో ద్విచక్ర వాహనాలు గాని కార్లు ట్రాక్టర్లు ప్రయాణించాలంటే ఇబ్బందికరంగా తయారైంది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉండవని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనాను సంబంధిత అధికారులు పరిశీలించి ఆ మార్గాన్ని మరమ్మతులు చేయించి లేదా నూతన మార్గాన్ని మంజూరు చేయించి ప్రజలకు సౌకర్యవంతం చేయాలని బతినివారిపల్లె చాకలికొండ గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు.